క్లుప్తంగా

తక్కెళ్లపాడులో మాజీ ఎమ్మెల్యే కాసు పర్యటన



దాచేపల్లి: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి గురువారం పర్యటించారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత పాశం అంకురాజు ఇటీవల మృతి చెందాడు. అంకురాజు నివాసానికి కాసు చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంకురాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉప్పలపాడు ఇన్‌చార్జి సర్పంచిగా మంగమ్మ



వెల్దుర్తి: మండలంలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి సర్పంచిగా మొగిలి మంగమ్మను గురువారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గత పంచాయతీ ఎన్నికల్లో పెద్ద మనుషుల ఒప్పందం మేరకు మీసారి వెంకటరమణ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లగా మొగిలి మంగమ్మను ఇన్‌చార్జి సర్పంచ్‌గా చేయటం జరిగిందన్నారు. నూతన సర్పంచ్‌గా ఎన్నికైన మంగమ్మ గ్రామాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలని, ప్రజలందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మేకల కోటిరెడ్డి, కుప్పనాతి సత్యం, కుర్రా పోతురాజు, సాంబిరెడ్డి, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

ఏపీఎన్‌జీవో అసోసియేషన్ పిడుగురాళ్ల శాఖ ఎన్నిక



పిడుగురాళ్ల: పిడుగురాళ్ల తాలుకా ఏపీఎన్‌జీవో అసోసియేషన్ అధ్యక్షుడిగా దామెర్ల పట్టాభిని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా బి.వెంకటేశ్వర్లు వ్యవహరించగా 11 మంది సభ్యులతో కూడిన అసోసియేషన్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దామెర్ల పట్టాభి, కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా జైపాల్, సహాధ్యక్షుడిగా ప్రభాకరరావు, ఉపాధ్యక్షులుగా పి.శాంతమ్మ, స్వామినాయక్, ఎ.సోమయ్య, సహాయ కార్యదర్శులుగా ఎస్‌కే ఖాశీం, ఎస్‌కే అజారుద్దీన్, జి.విజయశాస్త్రి, మహిళా కార్యదర్శిగా రోజారాణిలను ఎన్నుకున్నారు.

మాలధారులకు సద్ది



దాచేపల్లి: మండలంలోని తంగెడ వేంటేశ్వర స్వామి దేవాలయంలో మాలధారులకు సద్ది కార్యక్రమాన్ని గురువారం నుంచి ప్రారంభించారు. స్థానిక మాజీ శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి సహకారంతో పలువురు వైఎస్సార్‌సీపీ నేతల ప్రోత్సాహంతో 41 రోజుల పాటు 80 మందికిపైగా శివ, అయ్యప్ప మాలధారులకు సద్దిని అందించనున్నారు. వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పీఠం వద్ద ప్రత్యేక పూజల అనంతరం మాలధారులకు సద్దిని అందించారు. అయ్యప్ప, లక్ష్మీనరసింహస్వామి మాలధారులకు సద్దిని ఏర్పాటు చేశామని, భవిష్యత్‌లో మరింత మంది మాలధారులకు సద్దిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు యల్లయ్య, వెంకటరెడ్డి, మల్లారెడ్డి, శౌర్రెడ్డి, వీరాస్వామి, రామచంద్రారెడ్డి, నరసింహారావు, జానకీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలిథిన్ వాడకంతో పర్యావరణం కలుషితం

సత్తెనపల్లి: పాలిథిన్ వాడడం వలన పర్యావరణం కలుషితం అవుతుందని సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద్ కుమార్ అన్నారు. స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం పురపాలక సంఘ కార్యాలయం నుంచి గార్లపాడు బస్టాండ్ వద్ద గల మాతాజీ హోల్‌సేల్ పాలిథిన్ షాపు, ఇతర రిటైల్ పండ్ల బళ్ల వారిపై పురపాలక సంఘ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సుమారు 40 కేజీల పాలిథిన్ వస్తువులను సీజ్ చేసి మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. కమిషనర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పాలిథిన్ వలన పర్యావరణం కలుషితం అవుతుంద ట, పట్టణ ప్రజలు, వ్యాపార సంస్థలు అవగాహన కలిగి వాటిని నిషేధించేందుకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.విజయసారథి, శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రులు పాల్గొన్నారు.

నాడు వైద్యం ఘనం... నేడు దైన్యం

- మనం పెట్టే సంతకం.. పిల్లల తలరాతలు మారుస్తుంది
- మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



కోటి సంతకాల సేకరణ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు తదితరులు

గురజాల: గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి పాలనలో వైద్యం ఘనంగా ఉండేదని నేడు కూటమి పాలనలో దయనీయంగా మారిందని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని బేడబుడగ జంగాల కాలనీ, మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కరపత్రాలను వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి గురువారం రాత్రి మాజీ ఎమ్మెల్యే కాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగాన్ని సువర్ణ అధ్యాయంగా మారిస్తే కూటమి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు వైద్య రంగాన్ని నీరుగార్చి ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేస్తున్నారని విమర్శించారు. పేదలకు వైద్య విద్యతో పాటు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం నీరుగార్చే పనిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. మనం ఈ రోజు పెట్టే సంతకాలు మన పిల్లల తలరాతలు మారుస్తాయన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని పేదలు జగన్ హయాంలో ఆనందంగా ఉన్నారన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి కూటమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు.

మీకు గుర్తింపు తెచ్చే బాధ్యత నాది...

బేడబుడగ జంగాలకు ఎస్సీలుగా గుర్తింపు తీసుకువచ్చే బాధ్యత నాది అని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. ఎస్సీలుగా ఉన్న బేడబుడగ జంగాలను టీడీపీ ఎస్సీ జాబితా నుంచి తొలగించిందని గుర్తు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో బేడబుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని పార్లమెంట్‌లో కూడా ప్రస్తావించడం జరిగిందన్నారు. రానున్నది జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని అధికారంలోకి రాగానే ఎస్సీ జాబితాలోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు వి.అమరారెడ్డి, మండల, పట్టణ కన్వీనర్లు కొమ్మినేని బుజ్జి, కె.అన్నారావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కలకండ ఆంద్రెయ్య, పోలు వీరారెడ్డి, మన్నెం ప్రసాద్, కర్రా చినకోటేశ్వరరావు, వేముల చలమయ్య, కావూరి అంజిబాబు, జక్కా రమణ, బాలిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి కూటమి సర్కార్ వెన్నుపోటు

దాచేపల్లి: నిరుపేదలకు అందే నాణ్యమైన వైద్యానికి కూటమి సర్కార్ వెన్నుపోటు పొడిచిందని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9 వార్డులు, గామాలపాడు గ్రామంలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ సాంబయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయటం వలన పేదలకు వైద్యం, వైద్య విద్య అందుబాటులో లేకుండా పోయిందని, పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, మండల కన్వీనర్ కోట కృష్ణ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ కందుల జాను, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్ బాషా, కొమరబత్తిన విజయ్‌కుమార్, అధికార ప్రతినిధి షేక్ జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచులు మందపాటి రమేష్‌రెడ్డి, సంకురాత్రి వీరయ్య, కౌన్సిలర్లు చాట్ల క్రాంతికుమార్, శ్రీరాం పోలు, కో ఆప్షన్ సభ్యుడు గుంజా వెంకటప్పయ్య, నాయకులు మునగా శ్రీనివాసరావు, మునగా వెంకటేష్, దాచేపల్లి సైదారావు, బొమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు, బొమ్మనబోయిన మహేష్, సూరి, రత్నం, కల్లూరు లింగయ్య, బండ్ల ఏసుపాదం, కొమ్ము బుజ్జి, షేక్ సైసావలి, షేక్ వలి, సైదా, రఫీ, మునగా కొండలు, కొలా శ్రీనివాసరెడ్డి, షేక్ డాడీ, సుభానీ, బాషా, మున్నా, గన్ను బుడే, అల్లిసా, గుంజా వెంకట్రావ్, వేముల గోపి, ఉప్పు వెంకట్రావ్, ముంద్రా శ్రీను, కొమ్మా కరుణాకర్, కొండవీటి కొండలరావు, షేక్ నాగుల్‌మీరా, అంబటి ఆంజనేయులు, బొమ్మిరెడ్డి నరసింహారావు, జగన్నాథం, కాటయ్య, గాదె రామకృష్ణారెడ్డి, సంకురాత్రి వెంకటేశ్వర్లు, ముళ్లపాటి నరసింహారావు, అక్కినపల్లి సత్యం, బొమ్మిరెడ్డి నాగరాజు, బండ్ల అఖిల్, బండ్ల కోటయ్య, చాట్ల డేవిడ్, పాప, అన్నం సైదులు, అన్నం రాములు, కటికాల మరియదాసు పాల్గొన్నారు.

23వ వార్డులో కోటి సంతకాల సేకరణ

పిడుగురాళ్ల: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు అంటూ వైఎస్సార్‌సీపీ తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా 23వ వార్డులో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు స్వచ్ఛందంగా హాజరై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా పేదలకు అందాల్సిన వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు జూలకంటి శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్లా, కత్తెరపు వాసుదేవరెడ్డి, కందులూరి శివయ్య, కాలే మాణిక్యరావు, చల్లగుండ్ల స్వామి, జీవీ సుబ్బయ్య, కోట బుచ్చిబాబు, దరియావలి, 23వ వార్డు నాయకులు దేవర శ్రీను, బత్తుల వీర్ల వెంకయ్య, దేవరశెట్టి సురేష్, షేక్ ఖాశీం, షేక్ నజీర్, అంగడి నాగరాజు, కోడిరెక్క మనోహర్, గంజనబోయిన వీరయ్య, దేవరశెట్టి లోకేష్, ఉప్పల రామలింగేశ్వరరావు, కోడిరెక్క తిరుపతిరావు, బత్తుల వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణను అడ్డుకొని తీరుతాం

మాచవరం: రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకున్న తీరుతామని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దు ప్రసాద్ అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆదేశాలతో మండల కేంద్రమైన మాచవరంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ జక్కుల కొండలు, నియోజకవర్గ రైతు విభాగం కన్వీనర్ గుర్రం గురవారెడ్డి, మండల యూత్ కన్వీనర్ ముండ్లపాటి చిన్న ఆంజనేయులు, మండల కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ జానీ, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి కోటయ్య, అనిల్ కుమార్, వంకాయల రమేష్, ఎంపీటీసీ గురవయ్య, దండు కాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకోనాంపేట గ్రామంలో కోటి సంతకాల సేకరణ

విజయపురిసౌత్: పేదలకు వైద్య విద్య దూరం చేయటానికి చంద్రబాబు కుట్ర పన్నారని అందుకే వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తున్నారని మాచర్ల మండలం ఏకోనాంపేట వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసి బడా నేతలకు అప్పగించాలని చూస్తుందన్నారు. దీనికి చెక్ పెట్టేందుకే వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం తలపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జింకల వెంకటేశ్వర్లు, సభ్యులు ఆంగోతు మంత్రూనాయక్, సీనావత్ కేలా, తాళ్ళ రామయ్య, మేకల చెన్న కృష్ణ, బొద్దికూర యల్లయ్య, జింకల కాటంరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దాచేపల్లిలోని 1వ వార్డులో కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు



కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో సంతకాలు చేస్తున్న మహిళలు



ఏకోనాంపేట గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన



కొత్తపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు



కంభంపాడు గ్రామంలో సంతకం చేస్తున్న స్థానికులు

మాచర్ల రూరల్: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఉద్యమం ప్రభంజనంలా మారుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతురెడ్డి కోటిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొత్తపల్లి, భైరవునిపాడు, కంభంపాడు గ్రామాలలో కోటి సంతకాల సేకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్యం అలాగే పేద విద్యార్థులకు వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో కోట్లాది రూపాయలతో ప్రభుత్వ వైద్యశాలలు, కళాశాలలను నిర్మిస్తే కూటమి ప్రభుత్వం వాటిని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలనే నీచమైన ఆలోచనను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, నాయకులు గోగిరెడ్డి హనిమిరెడ్డి, అప్పిరెడ్డి సాంబశివారెడ్డి, పోతురెడ్డి మస్తాన్‌రెడ్డి, దశబంధపు కొండలు, దగ్గుల లక్ష్మారెడ్డి, పాదం లచ్చయ్య, ఆలేటి సురేష్‌బాబు, మహేష్, ఏలియా, కాటయ్య, ప్రభాకరరావు, కిరణ్, లక్ష్మణ్ రావు, రంగారావు, కిషోర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కంభంపాడులో...

మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు కూటమి ప్రభుత్వం యత్నిస్తున్న విషయంపై కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కంభంపాడులో నిర్వహించారు. సొసైటీ బ్యాంకు మాజీ చైర్మన్ గాదె శ్రీనివాసరెడ్డి (కడపరెడ్డి) నేతృత్వంలో సంతకాల సేకరణను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్టి నాగిరెడ్డి, దుర్గెంపూడి రామకృష్ణారెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, కామసాని చెన్నారెడ్డి, గాదె సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, లింగారెడ్డి, నారాయణరెడ్డి, నరేంద్రరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులున్నారు.

ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వం

రెంటచింతల: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన చేస్తుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పశర్లపాడు గ్రామంలో నిర్వహించిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమంలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కోటి సంతకాల సేకరణ పోస్టర్లును ఆవిష్కరించి సంతకాలు సేకరించి మాట్లాడారు. పేద ప్రజలకు వైద్య విద్యను దూరం చేయడానికే కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తుందని విమర్శించారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పేదలకు వైద్య విద్యతో పాటు ఉచితంగా వైద్యాన్ని అందించడానికి 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడానికి కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతరెడ్డి వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు ఆరికట్ల వెంకటేశ్వరరెడ్డి, మందాల అక్కిరెడ్డి, ఆరికట్ల వెంకటరెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, వెన్నా చినలింగారెడ్డి, జె.దస్రూనాయక్, ఎస్.హరినాయక్, ఎం.చంద్రనాయక్, కె.రంగానాయక్, మోహన్‌నాయక్, పంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



పశర్లపాడులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో సంతకం చేస్తున్న మహిళ

కూటమి నేతలు పిచ్చి భ్రమలను ప్రజలకు కల్పిస్తున్నారు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్



పిడుగురాళ్ల: మైక్రోసాఫ్ట్ కంపెనీని చంద్రబాబు తీసుకువచ్చారని, లోకేష్ గూగుల్ కంపెనీ తీసుకువస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను కూటమి నాయకులు భ్రమలో పడవేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి, అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జానపాడు రోడ్డులోని ఓయాసిస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గూగుల్ డేటా సెంటర్‌కు రూ.22 వేల కోట్ల రాయితీ ఇస్తున్న కూటమి ప్రభుత్వం ఉద్యోగ కల్పనకు ఐటీ పార్కు ఏర్పాటు చేయాలని ఎందుకు డిమాండ్ చేయటం లేదన్నారు. ఈ గూగుల్ డేటా సెంటర్ విశాఖపట్నంలోని ప్రజలందరు వాడుకునే కరెంట్‌ను ఒక పది నిమిషాల్లోనే వినియోగించుకుంటుందన్నారు. గూగుల్ డేటా సెంటర్‌కు 5 టీఎంసీల వాటర్ కావాల్సి ఉండగా ఆ వాటర్‌ను పోలవరం నుంచి ఇస్తామని చెబుతున్నారని, అసలు పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. ఈ డేటా సెంటర్ వలన డైరెక్ట్‌గా 200 మందికి మాత్రమే ఉద్యోగాలు వస్తాయని, మెయిన్ స్ట్రీమ్ మీడియా ప్రకటించిందని, 1.88 లక్షల ఉద్యోగాలు ఎలా వస్తాయో విద్యా శాఖ మంత్రి లోకేష్ చెప్పాలన్నారు.

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



వెంకటేశ్వర్లు భార్య విజయలక్ష్మిని పరామర్శిస్తున్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

రెంటచింతల: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెదదోర్నాల మండలం నల్లగుంట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త బి.వెంకటేశ్వర్లు ఇటీవల దారుణహత్యకు గురయ్యారు. గురువారం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ హత్యకు గురైన వెంకటేశ్వర్లు భార్య విజయలక్ష్మిని పరామర్శించేందుకు మండలంలోని రెంటాల గ్రామం వచ్చి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఆయన భార్య విజయలక్ష్మిని పరామర్శించారు. పార్టీ మీ కుటుబానికి అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలన్నారు. రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కు రెంటచింతలలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, పార్టీ జిల్లా నాయకులు ఏరువ ప్రతాప్‌రెడ్డి, గాలి ప్రతాప్‌రెడ్డి, పేర్ల ముత్తయ్య, యాంపాటి ప్రతాప్‌రెడ్డి తదితరులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఎమ్మెల్యే చంద్రశేఖర్ వెంట జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన నాయకులు నవులూరి చెన్నారెడ్డి, పార్టీ నాయకులు ఇగుటూరి శ్రీనివారెడ్డి, పాతపాటి పిచ్చిరెడ్డి, చింత శివారెడ్డి తదితరులున్నారు.

చెత్త నిర్వహణ.. సంపద సృష్టిపై దృష్టి సారించండి

యడ్లపాడు: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్వచ్ఛత అవగాహనపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలం పరిధిలోని డ్వాక్రా సంఘాల లీడర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి.హేమలతాదేవి మాట్లాడుతూ... చెత్త నిర్వహణ, సంపద సృష్టిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. చెత్తను కేవలం వ్యర్థంగా చూడకుండా, దాని నుంచి సంపదను సృష్టించే పద్ధతులను నేర్చుకోవాలని, అలాగే ఇంటిలో పనికిరాని వస్తువులను కూడా సృజనాత్మకంగా ఉపయోగించి, ఇంటి అవసరాలు తీర్చుకునే పద్ధతిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆమె సూచించారు. తడి, పొడి చెత్తను వేరు చేయడంలో ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ఇది పరిసరాల పరిశుభ్రతకు మొదటి మెట్టు అని తెలిపారు. అనంతరం వెలుగు ఏపీఎం రవీంద్రనాథ్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, లక్ష్య సాధనకు అనుసరించాల్సిన విధానాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ షేక్ జాకీర్‌హుస్సేన్, వెలుగు సీసీలు, 12 గ్రామ సచివాలయాల కార్యదర్శులు, వీవోఏలు, డ్వాక్రా సంఘాల లీడర్స్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు వాసవి క్లబ్‌లో చేరండి



మాచర్ల: వాసవి క్లబ్ సేవలు పలు దేశాలలో ఉన్నాయని మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. గురువారం మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ప్రస్తుత ప్రెసిడెంట్, ఏఎన్‌యు ప్రొఫెసర్ సత్యనారాయణ పూర్వ ప్రెసిడెంట్లను శాలువాలతో సత్కరించారు. అనంతరం వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ సేవలు గురించి మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ, చేయవలసిన సేవా కార్యక్రమాలు గురించి చర్చించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గాన్ని ఈ నెల 19న ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో పల్నాడు జిల్లాకు సంబంధించిన సభ్యులను ఎంపిక చేయటం జరిగిందని పోలూరి నరసింహారావు పేర్కొన్నారు. ఇందులో భాగంగా తిరివీధి వెంకట నాగేశ్వరరావు, ప్రొఫెసర్ సత్యనారాయణ, మేడం నాగేశ్వరరావు, చుండూరు సత్యనారాయణ, నాగేశ్వరరావులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి పలువురు ఆర్యవైశ్యులు అభినందనలు తెలిపారు. సేవా కార్యక్రమాలలో ముందుండి పలు కార్యక్రమాలు చేయటం అభినందించదగిన విషయమన్నారు.

కష్టపడిన ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుంది

మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాసు

దాచేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు తప్పనిసరిగా ఉంటుందని ఆ పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలోని పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ ముఖ్య నేతలతో ఆయన మాట్లాడారు. కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాల నిర్వహణపై నేతలతో చర్చించారు. ప్రతి గ్రామం, వార్డులో కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని నేతలకు కాసు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తని గుర్తుపెట్టుకుని తగిన గుర్తింపు ఇచ్చి నా పక్కనే కుర్చోబెట్టుకుంటానని మాజీ ఎమ్మెల్యే కాసు చెప్పారు. జెండా మోసిన ప్రతి కార్యకర్త, ధర్నాకి, ఆందోళనలకు, కేసులకు భయపడని ప్రతి కార్యకర్తని కమిటీల్లోకి తీసుకుంటామని, ప్రతి పల్లెలో జగనన్న పోస్టని సోషల్ మీడియాలో పెట్టే ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. పార్టీ తరపున గుర్తింపు కార్డులను కూడా అందిస్తామని, కష్టపడిన వారికే ఫలితాలు ఉంటాయని ఆయన చెప్పారు. కమిటీల ప్రక్రియ పూర్తి అయిన తరువాత అందరితో తానే స్వయంగా సమావేశం అవుతానని, పార్టీ బలోపేతంపై చర్చిస్తానని తెలిపారు. పార్టీలోని సీనియర్ నేతలంతా సమన్వయంతో గ్రామాల్లో పర్యటించి కమిటీలను ఏర్పాటు చేయాలని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాసు చెప్పారు. సంజీవని లాంటి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందని, ఇంతటి దుర్మార్గమైన కుట్రలు చేస్తున్న కూటమి మోసాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లేందుకు మన అధినేత జగన్ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కందుల జాను, వైస్ చైర్మన్లు కొమరబత్తిన విజయ్‌కుమార్, షేక్ ఖాదర్ బాషా, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, అధికార ప్రతినిధి షేక్ జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి, సర్పంచులు కూసం నాగిరెడ్డి, తాటిపర్తి నర్సిరెడ్డి, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు

నరసరావుపేట టౌన్: మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ ఫిరోజ్ గురువారం తెలిపారు. పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక నరసరావుపేట పట్టణంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ నెల 14వ తేదీ కళాశాల నుంచి ఇంటికి బయలుదేరిన ఆమె రాలేదు. కుటుంబ సభ్యులు బాలిక కోసం గాలించినా ఫలితం దక్కలేదు. ఈ మేరకు బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బస్సులు లేక ప్రయాణికులు పడిగాపులు



మాచర్ల రూరల్: గత రెండు రోజుల నుంచి బస్టాండ్‌లో సకాలంలో బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్నూలు జిల్లాలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం డిపోలో సుమారు 80 బస్సులుండగా వాటిలో నుంచి సుమారు 35కు పైగా బస్సులు కర్నూలుకు తరలించటంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. గుంటూరు, నరసరావుపేట, హైదరాబాద్, మార్కాపురంతో పాటు పల్లెలకు వెళ్లేందుకు బస్సులు లేక గంటల తరబడి బస్టాండ్‌లో పడిగాపులు కాస్తున్నారు. గురువారం ప్రధాని సభకు ఒక రోజు ముందుగానే బస్సులు తరలించటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో బస్సులు చాలక ఇబ్బంది పడుతుంటే అవి కూడా సభలకు తరలించటంపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.